క్లుప్తంగా

బోగారంలో వైద్యశిబిరం

రామన్నపేట : మండలంలోని బోగారం గ్రామంలో సోమవారం మునిపంపుల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఆరోగ్య సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకట్, ఆరోగ్యబోధకుడు గోపాలు, డి.కవిత, ఎ.రమణ, జె.పారిజాత, సంధ్య పాల్గొన్నారు.

ప్రహరీ పనులు ప్రారంభం

భువనగిరి రూరల్ : మండలంలోని వీరవెల్లి గ్రామంలో కమ్యూనిటీ హాల్‌కు రూ.5లక్షలతో చేపట్టిన కాంపౌండ్ వాల్ నిర్మాణానికి సోమవారం కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి లు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కంచి లలిత మల్లయ్య, సర్పంచ్ కల్పన శ్రీనివాస్ చారి, ఉప సర్పంచ్ మాదాను కర్మలమ్మ జార్జ్, వార్డు సభ్యులు కంచి మహేష్, రేగు శ్రీశైలం, పోత్నక్ ప్రమోద్ కుమార్, ఎలిమినేటి కృష్ణా రెడ్డి, నానం కృష్ణ గౌడ్, సోకం రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు దత్త మహా యాగం

బొమ్మలరామారం : మండలంలోని పెద్ద పర్వతాపూర్ గ్రామంలోని శ్రీ సాయిధామం సేవాశ్రమంలో ఆశ్రమంలో మంగళవారం దత్త మహా యాగానికి నిర్వహించనున్నట్లు ఆశ్రమ పీఠాధిపతి శ్రీ రామానంద ప్రభూజీ సో మవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో విఘ్నేశ్వర పూజ, స్వస్తి వాచనము,అఖండ దీపాస్థాపనం, శ్రీ గురుపూజ, గోపూజ, దత్తాత్రేయ స్వామి వారికి పంచామృత అభిషేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం షష్టి వార్షిక అష్టోత్తర శతకుండాత్మక ఏకాహ్నిక దత్త యాగం ప్రారంభమవుతుందని తెలిపారు.

ఘనంగా అయ్యప్పస్వామి మహా పడిపూజ



తుర్కపల్లి : పడిపూజలో పాల్గొన్న అయ్యప్ప మాలధారులు

తుర్కపల్లి: మండల కేంద్రంలో ముఖ్యమంత్రి సీపీఆర్ఓ బోరెడ్డి అయోధ్యరెడ్డి అధ్వర్యంలో సోమవారం అయ్యప్పస్వామి మహాపడి పూజను ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెండెం శ్రీనివాస్ , బోరెడ్డి ఉపేందర్‌రెడ్డి, గురుస్వాములు తిప్పారం నగేశ్, బ్రహ్మం, పత్తిపాటి ఆనంద్, భాస్కర్, నాగరాజు, మల్లేశ్, రాజేశ్, వెంకటేశ రాజు, ఉదయ్, లక్ష్మీనర్సింహ రెడ్డి, లవయ్య, మహేశ్, హరీష్, కూరెళ్ల సందీప్‌చారి, పుట్ట ఆంజనేయులు, రాజుగౌడ్, వెంకటస్వామి, నవీన్‌కుమార్, శ్రీనివాస్, రాజేశ్, వినోద్, కార్తీక్, మణికంఠ, కనకరాజు, ఎర్రనవీన్, కలాసికం జగదీష్, మండడి ఉపేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ బోరెడ్డి రాంరెడ్డి, మాజీ సర్పంచ్ పడాల చంద్రం, ఎంపీటీసీ వనజ హన్మంత్‌రెడ్డి, ప్రతిభారాజేశ్, నాయ్, కొండాపూర్ మాజీ సర్పంచ్ సింగం వెంకటేశం తడక బాలరాజు పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : మండలంలోని బస్వాపురం గ్రామంలో సోమవారం పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర షిప్స్ అండ్ గొట్స్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్, ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు దూసరి స్వామి, మోహన్ గురుస్వామి మచ్చ నర్సింహ, రాంపల్లి చంద్రం, అనిల్, రమణ, ఉపేందర్, జిన్న నర్సింహ, రావుల రాజు, ఎలిమినేట్ కష్టారెడ్డి, వెంకటేష్, మాజీ ఎంపీపీ తోటకురి వెంకటేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు

తాడోజు శ్రీకాంత్‌రాజ్ జన్మదిన వేడుకలు

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆరాధ్య ఫౌండేషన్ వ్యవస్థాపకుడు తాడోజు శ్రీకాంత్‌రాజ్ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం స్థానిక తేజ ఆస్పత్రి, లక్ష్మీనర్సింహ క్లినిక్‌లలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆరాధ్య ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు గనగాని నరసింహ, కురుమేటి యాదయ్య, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ఎలిమినేటి జహంగీర్, నరేష్, సోంబాబు గౌడ్, యాకయ్య, నర్రె సురేష్, పోచం ఉపేందర్, బాలెంల మధు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆరాధ్య ఫౌండేషన్ వ్యవస్థాపకుడు తాడోజు శ్రీకాంత్ రాజ్ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బాల్నె రాజు, మాజీ సర్పంచ్ దబ్బెటి నర్సయ్య, కొమ్ము లింగస్వామి, మద్ది మురళి, లక్ష్మణాచారి, మురళి, సోమేశ్వరచారి, రాజబాబు, నవీన్‌చారి పాల్గొన్నారు.

రేపు అదనపు భవనం ప్రారంభోత్సవం

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో రిటైర్డ్ పెన్షన్‌దారుల సంఘం అదనపు భవనం ప్రారంభోత్సవాన్ని ఈ నెల 27న ప్రారంభించనున్నట్లు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు బద్దం యాదిరెడ్డి, కార్యదర్శి ఆకవరం వల్లబాయ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అదనపు భవనం ప్రారంభోత్సవానికి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య , ఎమ్మెల్యే మందుల సామేల్ ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు.

ఊరూరా క్రిస్మస్ వేడుకలు

జిల్లా వ్యాప్తంగా సోమవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా క్రైస్తవులు ఆయా గ్రామాల్లోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేసి కేక్ కట్ చేశారు. చర్చిలలో క్రీస్తు బోధనలను చదివి వినిపించారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆలేరు నియోజకవర్గంలో, ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి భువనగిరి నియోజకవర్గంలోని పలు చర్చిల్లో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేశారు. క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

– సాక్షి నెట్‌వర్క్



భువనగిరి : గాస్పల్ చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు



మన్నా చర్చిలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి



భువనగిరి : ప్రార్థన చేస్తున్న చిన్నారులు



యాదగిరిగుట్ట : కేక్ కట్ చేస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



గుండాల : అనంతారం చర్చిలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు కేక్ తినిపిస్తున్న సర్పంచ్



బొమ్మలరామారం : కేక్ కట్ చేస్తున్న నాయకులు



మోటకొండూర్ : సికింద్రనగర్ చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు



వలిగొండ : వెల్వర్తి చర్చిలో..



భూదాన్‌పోచంపల్లి : బాప్టిస్ట్ చర్చిలో..



భువనగిరి : సీఎస్‌ఐ చర్చి లో రొట్టె ముక్కలు అందజేస్తున్న పాస్టర్



అడ్డగూడూర్ : ప్రేయర్ పవర్ చర్చిలో కేక్ కట్ చేస్తున్న క్రైస్తవులు



రామన్నపేట : సువార్త చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు



భువనగిరి : సీఎస్‌ఐ చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు



భువనగిరి : గాస్పల్ చర్చిలో ప్రార్థనలు చేస్తున్న చిన్నారులు



భువనగిరి : గీతాలు ఆలపిస్తున్న మహిళలు



ఆలేరు : చర్చిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



భువనగిరి : సీఎస్‌ఐ చర్చిలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్ రెడ్డి

రాజ్యాంగ పరిరక్షణకు పోరాడాలి

భువనగిరిటౌన్ : రాజ్యాంగ పరిరక్షణకు పోరాడాలని కేవీపీఎస్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కొండమడుగు నర్సింహ, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ అన్నారు. సోమవారం కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం, ఎమ్మార్పీఎస్ ఇతర సామాజిక ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట మను ధర్మ శాస్త్రానికి సంబంధించిన ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్, సంఘ పరివార్ మతోన్మాద శక్తులతో ఈ దేశానికి భారత రాజ్యాంగానికి ప్రమాదం పొంచి ఉందన్నారు. ఈకార్యక్రమంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా అధ్యక్షులు అన్నంపట్ల కృష్ణ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఇటికల దేవేందర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు, జిల్లా ఉపాధ్యక్షులు నిలికొండ కిషోర్, కమిటీ సభ్యులు కోట కృష్ణ, మైనార్టీ నాయకులు అమనత్, జలీల్, డాకూరి ప్రకాష్, నిలికొండ శివ పాల్గొన్నారు.

పల్లెపహాడ్‌లో విషాదఛాయలు

ఆత్మకూరు(ఎం) : భువనగిరి బైపాస్ పరిధిలో వరంగల్–హైదరాబాద్ జాతీయ రహదారి వద్ద ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మండలంలోని పల్లెపహాడ్ గ్రామానికి చెందిన ఎగ్గిరి పాండు(37) మృతి చెందాడు. దీంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. పోస్టుమార్టం అనంతరం పాండు అంత్యక్రియలు సోమవారం గ్రామంలో నిర్వహించారు.

నాలం యాదగిరి గౌడ్‌కు నివాళి

గుండాల : మండలంలోని సుద్దాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నాలం యాదగిరి గౌడ్ మృతి చెందారు. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సోమవారం యాదగిరి గౌడ్ మృత దేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట పీఏసీఎస్ చైర్మన్ లింగాల భిక్షం గౌడ్, ఆల్డా డైరెక్టర్ దశరథ గుప్తా, ఉప సర్పంచ్ బత్తిని రవి, రాజరత్నం పాల్గొన్నారు.

పిలాయిపల్లి కాలువలో గుర్రపుడెక్క తొలగింపు

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని పిలాయిపల్లి కాలువలో పేరుకుపోయిన గుర్రపుడెక్కను తొలగింపు కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు పాక మల్లేశ్‌యాదవ్ మాట్లాడుతూ గుర్రపుడెక్క సమస్యను ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి దృష్టి తీసుకెళ్లగా ఆయన తన సొంత నిధులతో గుర్రపుడెక్కను తొలగిస్తున్నారని తెలిపారు.

ఎల్‌ఓసీ అందజేత

వలిగొండ : మండలంలోని ప్రొద్దటూరు గ్రామానికి చెందిన వంపు చంద్రయ్య ఇటీవల మంజూరైన రూ.2లక్షల ఎల్‌ఓసీని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సోమవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విశ్వకర్మ యోజనను సద్వినియోగం చేసుకోవాలి

ఆత్మకూరు(ఎం): విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని విశ్వకర్మ యోజన భువనగిరి పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ సమత అన్నారు. సోమవారం మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రారంభించి మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తుందన్నారు. బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో దేశం ముందడుగు వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర కన్వీనర్లు భాగ్యలక్ష్మి, సువర్ణ, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, రాష్ట్ర నాయకుడు బొట్టు అబ్బయ్య, జిల్లా నాయకులు బొబ్బల ఇంద్రారెడ్డి, నల్ల మాస రాజు, నాతి భిక్షపతి, మజ్జిగ నరేష్, మల్లారెడ్డి, ఆంజనేయులు, అనిత, నాగం సత్తిరెడ్డి, చిత్రలేఖ, రజిత, శైలజ, వరలక్ష్మి, మచ్చగిరి, లింగం, బాలనరసింహ తదితరులు పాల్గొన్నారు.



దరఖాస్తు ఫారం అందజేస్తున్న డాక్టర్ సమత

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు

బొమ్మలరామారం : మండలంలోని సోలీపేట్ గ్రామంలో సోమవారం ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ధ్వజ స్తంభం, నవ గ్రహాలను ప్రతిష్ఠించారు. ప్రతిష్ఠాపన ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత, బూడిద భిక్షమయ్య గౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సుదగాని హరి శంకర్ గౌడ్, ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ గూదే బాల్ నర్సింహులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూడూరి నవీన్ గౌడ్, మాజీ జెడ్పీటీసీ చీర్ల రాజేశ్వర్, మర్రి కృష్ణారెడ్డి, నాయకులు పోలగౌని వెంకటేష్ గౌడ్, ఈశ్వర్ గౌడ్, రామస్వామి, జంగా రెడ్డి, కృష్ణారెడ్డి, పోశం రెడ్డి, రాజమల్లారెడ్డి, భరత్, సింహ రెడ్డి, బాల్ నర్సింహ, ఆంజనేయులు గౌడ్, బోనంకూర మల్లేష్, రాజన్ నాయక్, నారాయణరెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

ఘనంగా అటల్ బిహారి వాజ్‌పేయి జయంతి

భువనగిరిటౌన్ : భారత మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి జయంతిని సోమవారం పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యాం సుందర్‌రావు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పట్టణంలోని శ్రీపచ్చలకట్ట సోమేశ్వరాలయం వద్ద దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతంశెట్టి రవీందర్, పాశం భాస్కర్, నార్ల నర్సింగ్‌రావు, మాయ దశరథ, చందా మహేందర్‌గుప్త, మల్లేశం, కౌన్సిలర్ బలరామ్, కవిత నర్సింహచారి, జగన్‌మోహన్‌రెడ్డి ఉన్నారు.

రామన్నపేట : వాజ్‌పేయి జయంతి సందర్భంగా సోమవారం మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, నాయకులు వనం అంజయ్య, శానగొండ మల్లికార్జున్, అక్కెనపల్లి సైదులు, బండ మధుకర్‌రెడ్డి, నకిరేకంటి సుదర్శన్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : భారత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారి వాజ్‌పేయి జయంతి వేడుకలను మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి, రాష్ట్ర నాయకుడు బొట్టు అబ్బయ్య, బొబ్బల ఇంద్రారెడ్డి, భిక్షపతి, సత్యనారాయణ, ఎడ్ల అనిత, గజరాజు కాశీనాథ్, బండి ఉప్పలయ్య పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి జయంతి వేడుకలను బీజేపీ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్, పసుపునూరి వీరేషం, బడుగు జహంగీర్, మల్లయ్య, రాజు, రాములు పాల్గొన్నారు.



భువనగిరిటౌన్ : వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పీవీ శ్యాంసుందర్‌రావు

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో వాజ్‌పేయి జయంతిని సోమవారం బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తేజా ఆసుపత్రిలో పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గౌరు శ్రీనివాస్, పోచం సోమయ్య, నర్సింహారెడ్డి, మహేందర్, ముత్తినేని తిరుమలేష్, అనిల్‌కుమార్, శ్రీను పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం : మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి వేడుకలను బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సూరపల్లి శివాజీ, సంగిశెట్టి లక్ష్మీనారాయణ, వంగరి రఘు, రాములు, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్ తదితరులున్నారు.

వలిగొండ : భారత మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి జయంతిని సోమవారం మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నాగేలి సుధాకర్ బంధారపు లింగస్వామి, దంతూరి సత్తయ్య, రాచకొండ కృష్ణ, బచ్చు శ్రీనివాస్, మైసోళ్ల మత్స్యగిరి, డోగిపర్తి సంతోష్, కృష్ణ, పాతకోట నరేష్, రాజు పాల్గొన్నారు.



మోత్కూరు : రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేస్తున్న నాయకులు

రాజాపేట : మండల కేంద్రంలో మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి జయంతిని సోమవారం ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు అశోక్‌గౌడ్, మండల అధ్యక్షుడు కాయితి బాల్‌రెడ్డి, ఎంపీటీసీ దాచేపల్లి రాజు, సిద్దేశ్వర్, లక్ష్మణ్, శ్రీనునాయక్, దాచేపల్లి శ్రీనివాస్, బూర్గు శేఖర్‌రెడ్డి, వినోద్, దిడ్డి సత్యనారాయణ, సిద్దులు, శంకర్, మధు ఉన్నారు.

చౌటుప్పల్ : పట్టణంలో వాజ్‌పేయి జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్, గుజ్జుల సురేందర్‌రెడ్డి, పోలోజు శ్రీధర్‌బాబు, వెంకటేశం, భిక్షమాచారి, వెంకటేశం, గోవర్ధన్ రెడ్డి, పురుషోత్తం, ధనుంజయ్య పాల్గొన్నారు.

తుర్కపల్లి : మండల కేంద్రంలో వాజ్‌పేయి జయంతిని బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ ఆకుల రమేశ్, సైదులు, నరేందన్‌నాయక్, ఆంజనేయులు, పాండు, చాందుపాషా, భాస్కర్ పాల్గొన్నారు.

మళ్లీ తెరపైకి అవిశ్వాసం!

- ఆలేరు మున్సిపల్ ఛైర్మన్‌పై కౌన్సిలర్ల అసహనం
- అవిశ్వాసం కోరుతూ ఇదివరకే అడిషనల్ కలెక్టర్‌ను కలిసిన కౌన్సిలర్లు
- బుధవారం కలెక్టర్‌ను కలిసేందుకు ప్రయత్నం



మున్సిపల్ కార్యాలయం

ఆలేరురూరల్: ఆలేరు మున్సిపాలిటీలో ముసలం మళ్లీ చాపకింద నీరులా విస్తరిస్తుంది. గతంలో 9 మంది కౌన్సిలర్లు కలెక్టర్‌కు అవిశ్వాస తీర్మానం పత్రం అందించారు. అప్పటి అధికార పార్టీ బీఆర్ఎస్ కౌన్సిలర్లను వారించి ఆ దిశగా అడుగులు వేయకుండా చూసింది. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో వెనక్కి తగ్గారు. అయితే ప్రభుత్వం మారడం, కాంగ్రెస్ పార్టీకి చెందిన బీర్ల ఐలయ్య గెలుపొందడంతో మరోసారి బీఆర్ఎస్ కౌన్సిలర్లు సొంత పార్టీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంరయ్యను మార్చాలనేది వారి డిమాండ్. వచ్చే ఏడాది డిసెంబర్‌తో మున్సిపాలిటీ పదవీ కాలం పూర్తి కానుంది. అయినప్పటికీ కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానం వైపు మొగ్గు చూపుతున్నారు.

మార్చాల్సిందేనని ఒత్తిడి..

ఆలేరు మున్సిపాలిటీలో మొత్తం 12 వార్డులు ఉన్నాయి. వీటిలో 9 వార్డులను బీఆర్ఎస్ అభ్యర్థులు కైవసం చేసుకోగా, 7వ వార్డులో బీజేపీ, ఒకటో వార్డులో కాంగ్రెస్ నుంచి చింతలపణి సునీత గెలిచారు. 4వ వార్డు నుంచి సమంతక ఇండిపెండెంట్‌గా గెలిచి అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అయితే సంపూర్ణ మెజార్టీగా 9 మంది కౌన్సిలర్లు ఉన్నప్పటికీ చైర్మన్‌ను మార్చాల్సిందేనని కొందరు కౌన్సిలర్లు ఒత్తిడి తెస్తున్నారు. ఈ విషయంపై గతంలో బీఆర్ఎస్ కౌన్సిలర్లను గొంగిడి దంపతులు ఇంటికి పిలిపించుకొని క్లాస్ ఇచ్చినట్లు సమాచారం. దీంతో అప్పట్లో కౌన్సిలర్లు తమ నిర్ణయాన్ని మార్చుకున్నారు. కానీ సొంత పార్టీలోనే కౌన్సిలర్లు తాజాగా మళ్లీ అవిశ్వాసం వైపు వైపు మొగ్గు చూపడం, క్యాంపులు నిర్వహించేందుకు సన్నద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది.

సొంత నిర్ణయాలు తీసుకుంటున్నారని..

మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య వైఖరిపై కొందరు అధికార పార్టీకి చెందిన కౌన్సిలర్లు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధి పనుల పట్ల సొంత నిర్ణయాలు తీసుకుంటున్నారని విమర్శలు ఉన్నాయి. చైర్మన్ ఇష్టం వచ్చినట్లు నిర్ణయాలు తీసుకుంటున్నారనే కారణంతోనే సొంత పార్టీ వర్గమే అవిశ్వాసం కోరుతున్నట్లు సమాచారం. కాగా.. సొంత పార్టీలోనే కొందరు చైర్మన్ పదవి ఆశిస్తున్నట్లు తెలుస్తోంది.

అవిశ్వాసం పెట్టాలని వినతి

ఆలేరు మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాసం పెట్టాలని గతంలో ఇచ్చిన తీర్మానం అమలు చేయాలని కౌన్సిలర్లు సంగు భూపతి, బేతి రాములు కందుల శ్రీకాంత్, 18వ తేదీన కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ వీరారెడ్డిని కలిసి విన్నవించినట్లు సమాచారం. బుధవారం మరోసారి కలెక్టర్‌ను కలవనున్నట్లు తెలుస్తోంది.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని సాయి విద్యా మందిర్ హైస్కూల్‌కు చెందిన 2002–03 బ్యాచ్ పూర్వ విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరినొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పి ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బీఎస్ఎన్‌మూర్తి, ఎల్.మల్లారెడ్డి, శ్రీనివాస్, రాజు, నాగార్జున రావు, యాదగిరి, భిక్షపతి, వినోద, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

మున్సిపల్ కార్యాలయం ఎదుట జర్నలిస్టుల ధర్నా

చౌటుప్పల్: మున్సిపల్ సమావేశానికి పిలిచి, తమను అవమానపరిచే విధంగా వ్యవహరించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ పలువురు జర్నలిస్టులు చౌటుప్పల్ మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. మున్సిపాలిటీ అభివృద్ధిపై ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సోమవారం సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న నేపథ్యంలో సాయంత్రం 4గంటలకు హాజరుకావాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు జర్నలిస్టులకు ఆహ్వానం పలికారు. చాలాసేపటి తర్వాత ఎమ్మెల్యే మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నారు. సన్మాన కార్యక్రమాలు పూర్తయ్యాక సమీక్ష ప్రారంభమవుతున్న సమయంలో మున్సిపల్ చైర్మన్ జర్నలిస్టులు బయటకు వెళ్లాలని చెప్పారు. తమను ఆహ్వానించి, గంటల తరబడి కార్యాలయం వద్ద పడిగాపులు కాయించి, చివరకు బయటకు పంపించడం పట్ల వారు ఆగ్రహానికి గురై మున్సిపల్ కార్యాలయ ఎదుట బైఠాయించి ధర్నా చేశారు. ఈ విషయంపై ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. అయితే ఇది కావాలని చేసింది కాదని తనను క్షమించాలని మున్సిపల్ చైర్మన్ జర్నలిస్టులను కోరారు.